కావ్యకథారత్నములు

విజయనగరము, 1917

Record no. 228

Kāvyakathāratnamulu

Vijayanagaramu, 1917

Record no. 228

Bibliographic Record Target

కావ్యకథారత్నములు / విజయనగరము : శ్రీ వేదవ్యాస ముద్రాక్షరశాల, 1917.

ii, 40 p. ;17 cm.

Record no. 228

Kāvyakathāratnamulu / Vijayanagaramu : Śrī Vēdavyāsa Mudrākṣaraśāla, 1917

ii, 40 p. ;17 cm.

Record no. 228

శ్రీరస్తు.

కావ్యకథారత్నములు

ఇవి హైస్కూలు విద్యార్థుల యుపయోగము కొఱకు
సంగ్రహింపఁబడినవి.



విజయనగరము

శ్రీ వేదవ్యాస ముద్రాక్షరశాలయందు ముద్రితము.

1917

 [వెల 0-6-0

4253

విషయసూచిక

తప్పొప్పుల పట్టిక.

పుట.	తప్పు.	ఒప్పు.
1	తత్పులతో	తత్సుతులతో
9	అన్నితిని	అన్నిటిని

4253

పీఠిక.

భారతము.—ఇందు భరతవంశపు రాజుల చరిత్రము చెప్పఁబడెను గనుక దీనికీపేరు కలిగెను. దీనిని వేదవ్యాసులు సంస్కృత భాషలో వ్రాసెను. కవి త్రియమను పేరఁ బ్రసిద్ధిగాంచిన నన్నయ, తిక్కన, శంభుదాసులచే నియ్యది యాంధ్రీకరింపఁ బడెను.

కవుల విషయము

I నన్నయ భట్టారకుఁడు:—

ఇతఁడు భారతమును దొలుతఁ దెనిఁగింపఁ బూనిన కవి. ఇతనికి 'వాగనుశాసనుఁడ' నియు, 'ప్రథమాచార్యుఁడ' నియు బిరుద నామములు గలవు. ఇతఁడు వేఁగి దేశమునందలి రాజమహేంద్రవరము నేలుచుండిన రాజమహేంద్రుఁడను నామాంతరముగల రాజరాజనరేంద్రుని యాస్థాన కవీంద్రుఁడు. రాజనరేంద్రుఁడు క్రీ॥ శ॥ **1022—1063** వఱకుఁగల కాలమున రాజ్యము చేసినట్టు నిదర్శనము లుండుటచేత నన్నయ **11**వ శతాబ్దములోనివాఁడనుట స్పష్టము. ఇతఁడు భారతములోని 'ఆది, సభాపర్వములను, అరణ్యపర్వములో మొదటి సగమును' దెనిఁగించెను. ఇదిగాక 'ఆంధ్రశబ్ద చింతామణి' యనెడి వ్యాకరణము, "లక్షణ సార" మను ఛందస్సును వీని యితర గ్రంథములు.

2 తిక్కనసోమయాజి:—

నన్నయభట్టునకుఁ బిమ్మటఁ గొంతకాలమునకు భారతమునందు విరాటపర్వము మొదలు స్వర్గారోహణపర్వ పర్యంతమయిన పదునేను పర్వములను, నితఁడు తెనిఁగించెను. ఇతనికి 'ఉభయకవి మిత్రుఁడ' ను బిరుదాంకము గలదు. నెల్లూరి నేలుచుండిన మనుమసిద్ధి రాజునకీతఁడు మంత్రియును, నాస్థాన కవియునై యుండెను. మనుమసిద్ధి రాజు క్రీ॥ శ॥ **13**వ శతాబ్దములోని

వాఁడైనట్లు నిదర్శనములుండుటచేత నీకఁ గూడ నాకాలమునాఁటి వాఁడనుట స్పష్టము. ఇతఁడు రచించిన వేఱొకగ్రంథము నిర్వచనోత్తరరామాయణము. ఆగ్రంథము నందలి కొన్నిపద్యములిందు సంగ్రహింపఁ బడియున్నవి.

3 ఎఱ్ఱాప్రెగ్గడ (శంభుదాసుఁడు):—

నన్నయభట్టు విడిచిన అరణ్యపర్వము వెనుకటి సగమును నితఁడు తెనిఁగించి భారతాంధ్రీకరణమును బూర్తిగావించెను. ఇతనికి "ప్రబంధ పరమేశ్వరుఁ" డని బిరుదు. ఇతఁడు, నెల్లూరి మండలములోని యద్దంకి రాజధానిగాఁ జేసికొని రాజమహేంద్రవరము వఱకుఁ గలదేశము నేలుచుండిన అనవేమభూపాలుని యాస్థానకవి. ఈవేమభూపాలుఁడు క్రీ॥ శ॥ 14వ శతాబ్దమధ్యమున నున్నవాఁడనుటకుఁ దగినయాధారము లుండుటచేఁ గవి కూడ నాశతాబ్దమువాఁడనుట స్పష్టము.

ఇతఁడు రచించిన యితరగ్రంథములు:— (1) లక్ష్మీనృసింహపురాణము, (2) రామాయణము, (3) హరివంశము. "శ్రీకృష్ణుని బాల క్రీడాభివర్ణనము" అను పేర నిందు సంగ్రహింపఁ బడిన పద్యములీ హరివంశములోనివి.

4 గౌరనమంత్రి:—

హరిశ్చంద్ర కథను దెనుఁగునఁ బ్రత్యేక గ్రంథముగ వ్రాసినవారిలో నీగౌరనయే మొదటివాఁడు. ఇతఁడు, మృదుమధురమగు శైలితో రసవంతములగు ద్విపద కావ్యములు వ్రాసి యాంధ్రభాష కపూర్వాలంకార మొనర్చినవాఁడని చెప్పక తప్పదు. ఇతఁడిప్పటికి సుమారు 400 సంవత్సరముల క్రిందటి కాలమున అనఁగా 15వ శతాబ్ద ప్రారంభములో నున్నట్లు కొన్నినిదర్శనములు గానఁబడు చున్నవి. ఇతఁడు రచించిన యింకొక గ్రంథము 'నవనాథోపాఖ్యాన'మను ద్విపద కావ్యము.

శ్రీరామా.

పాండవ ధార్తరాష్ట్రుల భేదకారణ సంగ్రహము

సీ. పాండుకుమారులు ♦ పాండుభూపతి పరో
క్షంబున హస్తిపు ♦ రంబునందు
ధృతరాష్ట్రునొద్దఁద ♦ త్సుతులతో నొక్కటఁ
బెరుగుచు భూసుర ♦ వరులవలన
వేదంబులును ధను ♦ ర్వేదాది విద్యలుఁ
గఱచుచుఁ గడలేని ♦ యెఱుకఁ దనరు
చున్నఁ దద్విపుల గు ♦ ణోన్నతి సైషక
దుర్యోధనుండు దు ♦ ష్కార్యమెత్తి
దుర్ణయమున శకుని ♦ కర్ణ దుశ్శాసనుల్
గఱపఁ బాండవులకు ♦ నఱయఁ జేయఁ
గడఁగెఁ బాండవులును ♦ గడుధార్మికులు గాన
పోరయైరి వారి ♦ దురితే విధుల. 1

వ. అదియెట్లనిన నొక్కనాఁడు జలక్రీడాపరిశ్రమ ఖిన్నచేష్టితుండయి ప్రమాణకోటిస్థలంబున నిద్రితుండైన భీమసేను నతిఘనలతాపాశ బద్ధుంజేసి గంగమడువునందొ్రచిన నాతండనంత సత్త్వుఁడు గావునఁ దద్బంధంబులెల్లఁ దెగ నీల్గి మీఁదికి నెగసె. మఱియొక్కనాఁడతి వ్యాయామఖేదంబున సుప్తుండైన

వాని సర్వాంగంబులయందుఁ గృష్ణసర్పంబులం బట్టి కఱపించిన నాతండు వజ్రమయదేహుండు గావునఁ దద్విషదంష్ట్రలు నాటవయ్యె. మఱియు నొక్కనాఁడు భోజనసమయంబున వానికి విషంబు వెట్టిన నతండు దివ్యపురుషుండు గావునఁ దద్విషంబన్నంబుతోడన జీర్ణంబయ్యె; మఱియు వారలకెల్ల నపాయంబు సేయ సమకట్టె. 2

సీ. వదలక కురుపతి ♦ వారణావతమున
లక్కయిల్ గావించి ♦ యక్కజముగ
నందఱఁ జొన్పి యం ♦ దనలంబు దరికొల్పఁ
బనిచినఁ బాండునం ♦ దను లెఱింగి
విదురోపదిష్ట భూ ♦ వివరంబునం దప
క్రాంతులై బ్రదికి ని ♦ శ్చింతులైరి
ధర్మవు నుచితంబుఁ ♦ దప్పని వారల
సదమలాచారుల ♦ నుదిత సత్య
రతుల నఖిలలోక ♦ హిత మహారంభుల
భూరిగుణుల నిర్జి ♦ తారివర్గు
లై వెలుంగువారి ♦ దైవంబ రక్షించు
దురితవిధుల నెపుడుఁ ♦ బొరయకుండ. 3

వ. ఇట్లు దుర్యోధనుండు సేయు నపాయంబుల వలనం బాయుచుఁ బాండవులు లాక్షాగృహదాహంబువలన నక్షయులై జననీసహితంబుగా వనంబునకుం జనిన నందు భీమసేనుండు హిడింబాసురుం జంపి వాని చెలియలి హిడింబను వివాహంబై యేకచక్రపురంబున కేగి యందు బకాసురుం జంపి విప్రులం గాచె. మఱియందఱు విప్రవేషంబున ద్రుపదపురంబునకుం జని యందు ద్రౌపదీస్వయంవరంబున మత్స్యయంత్రం బర్జునుం డాక్రమంబున నుఱలనేసి సకల రాజలోకంబు నోడించి ద్రౌపదిం జేకొనిన దాని నేవురు గురువచనంబున వివాహంబై

ద్రుపదపురంబున నొక్కసంవత్సరంబున్న నెఱింగి ధృతరాష్ట్రుండు వారి రావించి వారలకర్ధరాజ్యంబిచ్చి యింద్రప్రస్థపురంబున నుండఁ బనిచిన నందుఁ బాండవులు రాజ్యంబు సేయుచున్నంత. 4

క. ద్వారవతి కేగి యర్జును
డారంగ సుభద్రఁ బెండ్లి ♦ యైవచ్చి మహా
వీరు నభిమన్యుఁ గుల వి
స్తారకు సత్పుత్రు నతి ము ♦ దంబునఁ బడసెన్. 5

వ. మఱియు నర్జునుండు నగ్నిదేవుచేత దివ్యరథంబును, దివ్యాశ్వంబులును, గాండీవ దేవదత్తంబులును, నక్షయబాణతూణీరంబులుం బడసి సురగణంబులతో సురపతినోర్చి ఖాండవ దహనంబున నగ్నిదేవునిం దనిపె. మఱిమయు వలన సభాప్రాప్తుండై భీమునిచేత జరాసంధుం జంపించి దిగ్విజయంబు సేసి సార్వభౌముండై ధర్మరాజు రాజసూయ మహాయజ్ఞంబు గావించె నివి మొదలుగాఁగల పాండవుల గుణసంపదలు సూచి సహింపనోపక దుర్యోధనుండు శకుని కైతవంబున మాయాద్యూతంబున ధర్మరాజుం బరాజితుం జేసి పండ్రెండేడులు వనవాసంబును నొక్కయేఁడు జనపదంబున నజ్ఞాతవాసంబునుగా సమయంబు సేసి భూమి వెలువరించినం జని పాండవులు వనవాసంబున నున్నంత. 6

చ. పరమ గురూపదేశమునఁ ♦ బార్థుఁడు పార్థివ రత్నశేఖరుం
డరిది తపంబునన్ భుజ బ ♦ లాతిశయంబున నీశుఁ బన్నగా
భరణుఁ బ్రసన్నుఁ జేసిదయఁ ♦ బాశుపతాదిక దివ్యబాణముల్
హర సురరాజ దేవ నివ ♦ హంబులచేఁ బడసెం బ్రియంబునన్. 7

అక్కర. వనమునఁ బదియు రెండేఁడు లజ్ఞాత ♦ వాసమొక్కేఁడు
జనపదంబుననుండి తగఁగ నయ్యేండ్లు ♦ సలిపిసద్వృత్తు
లనఘులు మునువేఁడి కొనక మఱిభార ♦ తాజిసేయంగ
మొనసిరి పాండవ కౌరవుల భేద ♦ మూలమిట్టిదియ. 8

వ. ఇట్టి భరతకులముఖ్యుల వంశచరితాను కీర్తనంబుసంజేసి యిక్కథ శ్రీ మహాభారతంబునాఁ బరగె. 9

(నన్నయభట్టు)

భారతము, ఆదిపర్వము, 3వ ఆశ్వా.

శ్రీరస్తు.

నాళీజంఘుని చరిత్రము

చ. వినుమొక బ్రాహ్మణుండు కుల ♦ వృత్తములెల్లఁ దొఱంగి బోయదా
ని నొకతె నాలిఁ జేసికొని ♦ నెమ్మిఁ గిరాతులఁగూడి వేటకుం
జనుఁ దినుమాంస మద్దరిత ♦ సక్తుఁడు భోగపరుండు గావునన్
ధనము ఘటింపఁగాఁ దగువి ♦ ధంబని చూచి వణిగ్జనంబుతోన్. 1

వ. చెలిమిచేసి కొందఱు కోమట్లు బేహారంబువెంటదేశాంతరమునకుంజనఁ దానును వారితోడంగూడి పోవంబోవ గిరిగహన దుర్గమస్థలంబున నొక్క వనగజంబు. 2

గీ. సాతులోని కుఱికి ♦ జనముల నున్మద
లీల నేలఁ బెట్టి ♦ కాలఁ జమరఁ
జొచ్చుటయును భీతి ♦ విచ్చి నద్దిక్కులఁ
బఱచి రెల్లవారుఁ ♦ బటు రయమున. 3

క. ఆయనయుఁ గాంది శీకుం
డై యుత్తర దిక్కు వాఱి ♦ నతి దూరముగా
నాయెడ నొక మార్గము గని
పోయెను దానట్లు పోవఁ బోవంగెలనన్. 4

గీ. పొదల తఱచున డొంపమై ♦ పొడవు పఱపు
గలిగి వటుశ్రీవ తనమునఁ ♦ జెలువు మిగిలి
యున్న వట భూరుహము గని ♦ యుల్ల మచట
నిలువఁ గోరిన నామ్రాని ♦ నీడఁ జేరి. 5

క. వనలతల కుసుమ గంధము
గొని నుడివడు చల్లగాడ్పు ♦ కొండక వీవం
జనుపాఱ నచటఁ గూర్చుం
డెనతం డట్లుండ నచ్చ ♦ టికి లలిత గతిన్. 6

వ. ఒక్క మహాబకంబు వచ్చె నది పద్మభవునకుం బ్రసాదపాత్రం బగుచు నాళీజంఘుండును, రాజధర్ముండును నను పేళ్లం బరగు నాకొక్కఱకు నమ్మఱ్ఱినివాసంబై యుండు నప్పక్షి యిల్లే తెంచి యవ్విప్రునిం గాంచి ప్రియంబు పలకొను చూడ్కి నాదరించి. 7

క. ఎందుండి యేమి పనికై
యెందుల కేగెదవు భూసు ♦ రేశ్వర ప్రీతిం
బొందితి నిమఁ గని తగియెడు
విందవయితి నాకు నీదు ♦ విధముం జెపుమా. 8

వ. అని యడిగిన నతండేను మధ్య దేశయుండు గౌతముండను మహనీయ చరిత్రుని పుత్రుండ నాలస్యంబున వేదాధ్యయ నాది విప్రకర్మ విరహితుండనై కామ లోలత్వంబున బోయత యిల్లాలుగా బోయలం గలసియుండి పేదఱకంబునకు నలసి బేహారుల వెంట నొక్క సాతుం గూడి పరదేశంబున కరుగుచోట గిరి గహన దుర్గమ ప్రదేశంబున. 9

క. వనకరి యొక్కటి యాసా
తునకుఁ గవిసి జనచయంబు ♦ దుంపఁ గడఁగుడు
న్వాను మెల్లవారునుం గను
కనిఁ బఱచిరి భీతి నేను ♦ గానన భూమిన్. 10

ఆ.వె. పఱచి దిక్కు దప్పి ♦ భాగ్యంబు కల్మి నీ
దయిన నిలయమునకు ♦ నరుగు దేరఁ
గంటి ననిన మేలు ♦ గాక నీదారిద్ర్య
మపనయింతుఁ జింత ♦ నపనయింపు. 11

వ. అంతకు నాతిథ్యంబు గైకొనుమని రుచిమంతంబులగు మందాకినీ వినంబులు సుపక్వంబులు చేసి మధురంబులగు వన్య ఫలంబులు దెచ్చి తృప్తియగునట్లుగా నతనికి నాహార విధి యొనర్చి రాత్రి యగుటయుం బల్లవ పుష్ప సాంద్రంబగు శయనంబు కల్పించి యబ్బకపతి యద్ధరణీసురునితో సముచిత సల్లాపంబుల సుఖనిద్ర చేసి యారాత్రి గడపి వేగుటయు నవ్విప్రు నాలోకించి. 12

క. విను మిత్రుండును రజతముఁ
గనకము బుద్ధియును నాకు ♦ కారణములు మ
ర్త్యుని దారిద్ర్యము వాయుట
కని దేవ గురుండు సెప్పె ♦ నన్నిటిలోనన్. 13

క. మిత్రం డెక్కుడు కాశ్యప
పుత్రుఁడ వగునీకు నేను ♦ భూసురవర స
న్మైత్రి యనుష్ఠించెద నఁట
పాత్రము గాకుండుదే య ♦ పార శ్రీకిన్. 14

గీ. నా సఖుండు విరూపాక్షు ♦ నామధేయుఁ
డతని పురము మధువ్రజ ♦ మదియు మూఁడు
యోజనము లిచ్చటికి దాని ♦ యున్న తెరువు
పట్టి వేచని యాదైత్య ♦ భర్తఁ గనుము. 15

క. కాంచి యతనితో నేఁబు
త్తెంచితినని చెప్పు మతఁడ ♦ తి ప్రీతుండై
కాంచనములు రత్నంబులు
నంచితుఁగాఁ జేసి యిచ్చు ♦ నప్పుడ నీకున్. 16

క. అని యప్పురిదెస చెప్పినఁ
జనియాతం డతనిఁ గాంచి ♦ సముచిత భంగిన్

వినుపించె రాజధర్మన
కనుఁగులకును సఖుఁడననియు ♦ నతని పనుపునన్. 17

గీ. అరుగుదెంచితి ననియు ధ ♦ నార్థిననియు
నిట్లు వినుపించుటయు రాక్ష ♦ సేశ్వరుండు
తేటకొనఁ జూచి యాత్మ ని ♦ ప్పాటు డధముఁ
డగుట దోఁచుచు నున్నది ♦ యడుగవలయు. 18

వ. అని తలంచి. 19

క. కులమును విద్యయు వృత్తము
గలరూపెఱిగింపు మనినఁ ♦ గలఁగక తన్నుం
దెలియంగఁ జెప్పె విప్రుం
డలఘుండగు నసురపతికి ♦ నవికృతుఁ డగుచున్. 20

క. ఇతఁ డెట్టిఁడైన నేమగు
నతనికి సఖుఁడట్టి బకమ ♦ హత్తర సఖ్యం
బితనిం బాత్రము సేయదె
యితనికిఁ దృప్తి యగునట్లు ♦ లిత్తు ధనంబున్. 21

వ. అని నిశ్చయించి యతనికి నాహార సంభారంబులు సమీచీనంబులుగా నిర్వర్తింపఁ దగువారి నియోగించి మఱునాఁడు కార్తిక పౌర్ణమాసియైన భూసుర సహస్రంబులు దన గృహంబునం బసిండి పళ్లెరంబుల భోజనంబులు సేయను బహుళ దక్షిణలు పరిగ్రహింపను గల నైమిత్తిక క్రియానుష్ఠానంబులు గలిగిన నమ్మహాజనంబులలోఁ గలిపి యత్యంతాదరంబున. 22

క. మహనీయ బహుళ పూజా
సహితంబుగ భోజనంబు ♦ సంప్రీతిగ న
మ్మహితాత్ముఁడు నడిపెను దు
ర్వహ భారముగాఁగఁ గనక ♦ రాశియు మణులున్. 23

చ. కుడిచిన పళ్లెరంబును న ♦ కుంఠిత హర్షముతోడ నిచ్చినం
గడు ముదమంది యెత్తుకొని ♦ గాఢభరంబున కోర్చి మోవఁగా
మెడయును మూపు వీపులును ♦ మిక్కిలి నొవ్వఁగఁ గొంకువోవ నె
క్కుడు వెస నేగుదెంచెఁ గని ♦ కొక్కెర సమ్మదమంద మఱ్ఱికిన్. 24

గీ. అట్లు సంతోషమునఁ దేలి ♦ యతని దెప్పి
వోవ బకవల్లభుఁడు పక్ష ♦ పుట యుగమున
నల్లవీచి యాహార స ♦ మర్పణంబు
చేసి నిశ్చమైన సుఖనిద్ర ♦ సేయుచుండ. 25

వ. ఆదుర్బ్రాహ్మణుండు తనకు రేపటి పయనంబునకు నాహారంబు చింతించి "యిమ్మహాబకంబు శరీరంబు క్రొవ్వి యున్నది. దీనియందు మాంసంబు చాల గలదిది యేమఱి నిద్రవోయెడుఁ జావనడిచి చెండుకొని పోయెదం" గాకయని పాప నిశ్చయుండై చీర చక్కంగట్టుకొని యొక్క కాష్ఠంబు కరయుగంబునం జక్క నమర్చికొని. 26

క. అందంద మెడయుఁ దలయు న
మందాటోపమునఁ జెక్క ♦ మారు లడిచి చా
వుం దెలియఁ జూచి యలరెడు
డెందముతో, నీఁకలన్ని ♦ తిని వెస నూడ్చెన్. 27

గీ. ఊడ్చి బొందువు వ్రచ్చి మే ♦ నురిలి నంజు
డంతయును బుచ్చి పొదకఁగా ♦ నమరఁ గట్టి
కొనుచు వేగుఁబోకగుటయుఁ ♦ జనియె నట్టి
సమయమున మేలుకని దను ♦ జ ప్రభుండు. 28

క. పొలవలచె నేమి గీడొకొ
కలిగెడు నని తలఁచి మనను ♦ గలఁగఁగఁ బరివా
రలతోడ నుగ్గడించుచుఁ
జలియించుచు నుండఁ బొద్దు ♦ జామెక్కుటయున్. 29

వ. రాజధర్మునిం దలంచి. 30

ఉ. నిచ్చలు వచ్చు రేపకడ ♦ నెయ్య మెలర్పఁగ మత్సఖుండు నేఁ
డిచ్చటి కేలరాఁడు గుణ ♦ హీనత విప్రునియందుఁ గల్మినా
యిచ్చఁ దలంచితిన్ దులువ ♦ యేమి దలంచెనొ యక్కటా ! మదిన్
బొచ్చెము లేదునమ్మ బక ♦ పుంగవుఁ డెట్లగు నొక్కొ దైవమా ! 31

క. అని దూర వగచి యారయఁ
బనిచెం జనిగఅపి భటులఁ ♦ బలువుర వారున్
జని బకము డొక్క యేర్పడఁ
గని యతనికిఁ జెప్పి పుచ్చి ♦ కడు వేగమునన్. 32
వ: అవ్విప్రుని చొప్పువట్టి. 33

చ. పరిమెయిఁ బాఱి వానిఁ గని ♦ పట్టివెసం జెడకేలు గట్టి తె
చ్చి రసురభర్త చూచి యిటు ♦ చేరఁగఁ దేవలదీ కృతఘ్నునిం
బొరిగొని వేతినుండనినఁ ♦ బోకడ మాలిన వారమయ్య యి
ద్దురిత శరీరముం దినఁగ ♦ దోసము మాకని వారలొల్లమిన్. 34

వ. అతండు. 35

క. తినుఁడు తినకుండుఁ డేమై
నను జేయుఁడు వీనినేల ♦ నాముందరికిం
గొని వచ్చితిరని పలికిన
దనుజులు పురి వెడలఁ దెచ్చి ♦ తద్గాత్రింబున్. 36

క. వెడ కండనెత్తు రొలుకఁగఁ
బడఁ ద్రోచిన వచ్చి కుక్క ♦ పదువు వెనుకకున్
జడిసె కబళింప నొల్లక
కడుపులు నకనక పడంగఁ ♦ గౌరవముఖ్యా. 37
వ. అని చెప్పి భీష్ముండు. 38

క. వినుమది యట్టిద కుక్కలుఁ
దినఁగా రోయును గృతఘ్ను ♦ దేహము మాంసం
బని చెప్పు నాగమంబులు
మనుజేశ్వర ! తెల్లమయ్యె ♦ మనకిచ్చోటన్. 39
వ. అని పలికి వెండియు నిట్లనియె. 40

క. పుర పురఁ బొక్కుచుఁ బకపతి
కరంకమటఁ దేరఁ బనిచి ♦ గారవమున నె
య్యురు దాను నగ్ని యిచ్చి య
సురపతి యున్నంత వచ్చె ♦ సురపతి నెమ్మిన్. 41

క. కని యతఁడు సంభ్రమంబును
వినయంబును బెరయఁ గార ♦ వించి యడిగెనా
తని రాజధర్మ నీవే
యని దైన్యము దోప వగచి ♦ యశ్రులు దొరుఁగన్. 42

వ. అట్లడిగిన నమర విభుండు నీసఖుండు చతుర్ముఖునకు సఖుండగుట యెఱుంగవె? వానికి వగవనేల? యవ్వారిజాసనుండు దనపాలికినను దినంబు వాఁడు వచ్చుటంగోరి యుండుంగావున. 43

క. పలుమారును రామికి ను
త్తల పడియెడు దాననిట్టె ♦ దశ నతఁడొందెన్
జెలియగుట నతని డొక్కకు
నలఘు విధిం వహ్నియిచ్చె ♦ తది మేలుగదా. 44

వ. అట్లగ్ని సంస్కారంబుచేసి నీవు వచ్చిన యనంతరంబ తచ్చితా సవిూపంబున. 45

క. కడునర్మిలిఁ గ్రొత్తం జను
గుడుపఁ దొడఁగె నొక్క సురభి ♦ గురిసెం బాలం

బడు వత్స వక్త్ర ఫేనము
నుడిగాలిం దూలి పడియె ♦ సొదపై ననఘా. 46

వ. దానం జేసి యన్నాళీజంఘుండు సజీవితుండై యప్పటియట్ల యొప్పెడు నాకారంబుతో నరుగుదెంచుచున్నవాఁ డిట్లగుటకుఁ గారణం బద్దేవుని మహానుభావంబు. 47

క. అని చెప్ప నంత బకపతి
చనుదెంచెను దనుజపతికి ♦ సంతస మెసఁగన్
మును వాసవుఁడజు వాక్యము
న నపాశనిబద్ధుఁ జేసె ♦ నాఁడవ్విప్రున్. 48

క. ఆనాళీజంఘుండును
దాని నెఱిఁగి భూసురునకు ♦ దన కతమున న
ద్దీనదశ యగుట కోర్వక
వాని విడుపుగోరి వేడె ♦ వరముగ నింద్రున్. 49

చ. అతఁడును దివ్యబోధమున ♦ నాసమయంబున బ్రహ్మ సత్కృపా
న్వితుఁడగు టేర్పడంగ నివీని ♦ తతముండగు రాజధర్మ వాం
ఛిత మొనరించె విప్రునకుఁ జే ♦ ర్చిరి తెచ్చినవారు తద్ధన
ప్రతతియు దైత్యనాయకుఁడు వన్ప ♦ బకాధిపుఁ బ్రస్తుతించుచున్. 50

వ. అవ్విప్రుండు ధన సంచయంబు మోచుకొని మరలి మరలి చూచుచు సంభ్రమంబునం బోయెఁ దదనంతరంబ సురపతి. 51

క. సురపతియుఁ ద్రివిష్టపమున
కరిగె బకాధీశుఁడును ని ♦ జాలయమునకుం
గరిమంబు మెఱయఁ జనియెన్
బరితుష్టుండైన దైత్య ♦ పాలుండనుపన్. 52

క. అని చెప్పి తాత యిట్లను
మనుమనితో నాదరమున ♦ మఱియును బ్రహ్మ
ఘ్నునకును నిష్కృతి గలుగును
వినుము కృతఘ్నునకు లేదు ♦ విమలచరిత్రా. 53

క. ఆరయ మిత్రద్రోహము
దారుణమగు పాతక ♦ ము కృతఘ్నత కంటెన్
వైరముగొని విడువ వలయు
నా రెండు దెఱఁగులవారి ♦ నాప్తులైనన్. 54

క. మిత్రం డైహికములు నా
ముత్రికములునైన భద్ర ♦ ములు దలకొలుపున్
మిత్ర ధనంబులలోనను
మిత్రుఁడ యెక్కుడను మాట ♦ మెత్తురు ప్రాజ్ఞుల్. 55

క. ఉత్తమ కులజుఁడు సుగుణా
యత్తుఁడు సుస్నేహమతియు ♦ నగు మిత్రునకున్
జిత్త మెలర్చు తెఱంగునఁ
బొత్తుమనఁగ వలయు శుభము ♦ పొంద వలసినన్. 56

వ. అనియిట్లు కృతఘ్నతయు, మిత్రద్రోహంబును నధిక పాతకంబు లగుటయు, సన్మిత్రుం బాటించుట శుభంబు చేయుటయు, భీష్ముండు భీమాగ్రజునకుం జెప్పెనని చెప్పినవిని యయ్యుత్తమ పురుషుల సంప్రశ్నోత్తరంబు లిం మీఁద నెట్లుసెల్లె నెరింగింపవే యనుటయు. 57

(తిక్కన సోమయాజి)
(భారతము, శాంతిపర్వము ఆ॥ 3)

శ్రీరస్తు.

శ్రీరామునియశ్వమేధయాగము

గీ. అంత నొక్కనాఁట ♦ ననుజుల రావించి
ధర్మ సంగ్రహైక ♦ తత్పరాత్ముఁ
డగుటఁ బుణ్యకర్మ ♦ యత్నాదరమునవా
రలకు నిట్టులనియె ♦ రామనృపతి. 1

చ. క్రతువులయందు మేటియనఁ ♦ గానుతికెక్కిన రాజసూయము
ప్రతిహత వృత్తిఁజేయు నృప ♦ భావము గౌరవ మొందఁజేఁతయీ
ప్సితమిది మీకుఁజూడ నవి ♦ శేష సముద్యమమేనిఁ దత్క్రియా
రతమతి నుత్సహింపుఁడభి ♦ రామముగా విభవాస్పదంబుగన్. 2

చ. అనుడు వినీతిమై భరతుఁ ♦ డారఘునందను తోడనల్లని
ట్లనుఁగరుణా విధేయమతి ♦ యైపొగడొందిన నీకువిశ్వభూ
జనమనుజేశ్వరప్రకర ♦ సంక్షయమూలము నాఁబ్రసిద్ధికె
క్కినక్రతువేల యొండొకటి ♦ కిందొడఁగన్మముఁ బంపు పెంపునన్. 3

ఆ. అనిన పలుకులియ్య ♦ కొను రాఘవునకుసౌ
మిత్రియిట్టులనియె ♦ సత్రసమితి
యందు ముఖ్యమగుట ♦ నశ్వమేధంబుపూ
జ్యంబుదానిఁజేయు ♦ మధిపనీవు. 4

మ. అనినందమ్ముని మాటఁగైకొనిమహీ ♦ శాగ్రేసరుం డాతనిం
బనిచెన్ రాజుల విప్రకోటి మునులన్ ♦ బంధువ్రజం బంగరం
బనురాగంబునఁ బిల్వఁబంప నతఁడున్ ♦ యజ్ఞోచితా మంత్రణం
బొనరించెన్ సకలావనీశజనచి ♦ త్తోల్లాస సంపాదియై. 5

క. జనపతి వసిష్ఠముఖస
న్మునుల యనుజ్ఞగొని లక్ష్మ ♦ ణుని ఋత్విజులం
గనకాది వస్తుయుతముగ
వెనుకంబోఁ బనిచిహయము ♦ విడిచె నియతుఁడై. 6

తే.గీ. పుణ్యతరమగు నైమిశా ♦ రణ్యభూమి
భాగమునయజ్ఞ వాటము ♦ పారవిభవ
భాసితంబును శుచియుఁగాఁ ♦ జేసియున్న
నందులకుఁ జనిమంత్రతం ♦ త్రాన్వితముగ. 7

క. క్రతువొనరింపఁ దొడఁగిభూ
పతి పత్నీకృత్యములకుఁ ♦ బసిఁడినిసీతా
ప్రతిమనొడఁ గూర్చుకొనిహృ
ద్గతఖేదము లోనడచి ♦ ధైర్యము పేర్మిన్. 8

క. నానాదేశ సమాగతు
లైనవివిధ జనములంబ్ర ♦ యత్నంబునస
మ్మానించి తత్తదుచితా
నూననిఖిల సంవిధాప్ర ♦ యోజకుఁడగుచున్. 9

క. అన్నంబు వస్త్రములు సం
పన్నహిరణ్యంబు రుచిర ♦ బహు మణులునుశ
శ్వన్నిరతి నొసఁగుఁబ్రియమున
నన్నరపతి విప్రకోటి ♦ కచ్చెరువారన్. 10

క. సరసఫల కందమూలో
త్కరములు వేర్వేఱబహుల ♦ కటములుఁదెప్పిం
చి రఘువరేణ్యుఁడు సంయమి
వరులకు నొప్పించెశిష్య ♦ వర్గములలరన్. 11

ఉ. ప్రీతిజగంబు చిత్తములఁ ♦ బెంపువహింపఁగ నిట్లుచెల్లఁ(బ్రా
చేతసుఁ డమ్మఖంబునకు ♦ శిష్యయుతంబుగవచ్చి దారచిం
తాతురుఁడైన రామునియ ♦ థార్థ్యావిధానము శాతకుంభసీ
తాతను సంవిధానచరి ♦ తంబగు టెల్ల నెఱింగిహృష్టుఁడై. 12

క. సీతాతనయులఁ బ్రీతస
మేతుండై పిలిచివారి ♦ కిట్లనియె జఘ
న్యేతరుఁడగు రఘునందను
చేతోగతిఁ దెలియఁగోరు ♦ చిత్తముతోడన్. 13

ఉ. గేయరసంబు నింపునన ♦ కిల్బిష వర్ణములందు మాగధ
శ్రీయలవడ్డ కోవిదుల ♦ చిత్తములార్ద్రితఁ బొందునట్లుగా
నీయెడ సర్వరాగత ము ♦ నీంద్ర నరేంద్రుల పాలికేఁగి రా
మాయణ మర్థిఁబాడుఁడు ప ♦ మాహిత మానసవృత్తి నిత్యమున్. 14

తే.గీ. యాగశాలోప కంఠంబు ♦ నందుఁ బోయి
వెరవునై మీరలొక్కొక్క ♦ మరి క్రమమున
రాము చెవి సోఁకునట్లుగా ♦ నేమి భంగి
నైనఁ బాడుఁడు తగు పమ ♦ యంబు లెఱిఁగి. 15

క. జనులెవ్వరేని మిమ్మా
మనుజేంద్రుఁడున్న యెడకు ♦ మన్ననమైఁ దో
డ్కొని చనినను నాకర్ణన
మునఁ బతి పిల్పించెనేని ♦ ముదమునఁ జనుఁడీ. 16

క. మనుజేశ్వరు సభ నేను
న్నను లేకున్నను మనంబు ♦ నం గొంకక పా
వనమగు నానృపు చరితము
వినిపింపుఁడు చొచ్చి యతని ♦ వేడుకకుఁదగన్, 17

చ. అని మునిచెప్పి వేడ్క హృద ♦ యంబులఁ బట్టుకొనంగ మైథిలీ
తనయులు దానికియ్యకొని ♦ దండ నమస్కృతు లాచరించి వీ
డ్కొని పరిషత్ప్రదేశముల ♦ కుంజని పాడుచు నల్ల నల్ల నే
ర్పున మఖశాల చేరువకుఁ ♦ బోయి నృపశ్రుతి గోచరంబుగాన్. 18

క. సరసధ్వనిఁ బాడఁగ న
న్నరపతి యాలించి నిజగు ♦ ణస్తవన కథా
విరచన యగు టెఱిఁగి తదీ
య రసాను గుణపరీక్ష ♦ మభినందింపన్. 19

చ. తలఁచి మహీశులన్ మునులఁ ♦ దమ్ముల బంధుల సత్కవీంద్రులం
గలల విదగ్ధులైన నట ♦ గాయక వైణిక వాంశికాదులం
బిలువఁగఁ బంచి వైభవము ♦ పెంపెసలారఁగ వారలెల్లఁ దన్
గొలువఁగ నాకుశీలవుల ♦ కుం దగ దర్శనమిచ్చె నిచ్చినన్. 20

క. చొత్తెంచి రామువడు వ
చ్చొత్తిన చందమునఁ దనువు ♦ లొప్పఁగ రూపా
యత్తంబులైన జనముల
చిత్తములు వికాసమొంద ♦ సీతా తనయుల్. 21

తే.గీ. రాము చరితంబు గేయాబ్ధి ♦ రామ మధుర
పదవిలాస మనోహర ♦ భావ భంగిఁ
జతుర వాక్యార్థ ను ♦ వ్యక్త సరసలీల
వివిధగతిఁ బాడుచున్న య ♦ య్యవసరమున. 22

క. వీరల మునివేషంబుల
కారణమునఁ గాక యొడలి ♦ కట్టడయు ముఖ
శ్రీ రామణీయకంబు మ
హీరమణుని యట్లకాదె ♦ యిరువుర కరయన్. 23

క. అని యెల్లజనంబులు నె
మ్మనములఁ దలపోయుచుండ ♦ మనుజేశ్వరుఁడ
మ్మునిబాలకులకు నొసఁగెను
గనకము నాభరణములును ♦ గారవ మెసఁగన్. 24

చ. ఒసఁగిన నక్కుమారులవి ♦ యొల్లక పల్కిరి మాకుఁ గాయలుం
గసరులు వేళ్లు వల్కలులుఁ ♦ గాక సముజ్జ్వల భూషణంబులుం
బసిఁడియు నేల యుక్తమె త ♦ పస్వి జనంబులకుం బరిగ్రహం
బసమ భవద్గుణ స్తుతి క ♦ థైక పరత్వవిభూతి సాలదే. 25

చ. అనవిని గారవంబు హృద ♦ యంబునఁ బుట్టఁగ వారిఁజూచి య
య్యినకులముఖ్యుఁడుత్సుకత ♦ నెవ్వరివారల రీప్రబంధమే
ముని కృతమన్న నాదికవి ♦ మోము గనుంగొని యక్కుమారు లం
దనుమతి గాంచి యిట్లనిరి ♦ యానృపచంద్రునకుం బ్రియంబుగన్. 26

క. ఈసందర్భము వీరలు
సేసినయది మేము వీరి ♦ శిష్యులము రసో
ల్లాస మధురమగు దీని ను
పాసింతుము ప్రీతి నేత ♦ దనుమతి నెందున్. 27

చ. అనుడు వికాసమంది విభుఁ ♦ డమ్మునినాథు ముఖారవిందముం
గనుఁగొని మీకృపామహిమ ♦ గావ్య మయోజ్జ్వలమూర్తిఁ దాల్చి పా
వనముగఁ జేసె నాదులఘు ♦ వర్తనమున్ భువనంబు లాదరం
బునఁ గొనియాడునింక ననుఁ ♦ బుణ్యుఁడనైతిఁ ద్రిలోకపూజితా. 28

క. ఈవాత్సల్య మధిక సం
భావనమై మీరలెఱుక ♦ పఱుపకునికి యే
మో వీరలెవ్వరో వినఁ
గావలయున్ గూఢకథము ♦ గాఁ దగుసేనిన్. 29

క. అను రఘునాయకు పలుకులు
విని మునిపతి జనకతనయ ♦ వృత్తాంతం బీ
తని కెఱిఁగింపఁగ నిదితఱి
యని యతనికి నిట్టులనియె ♦ నందఱు వినఁగన్. 30

చ. వినయముఁ బెంపు నేర్పును వి ♦ వేకమునుంగల నీవు మేదినీ
తనయఁ దొఱంగు టెట్టులుచి ♦ తంబుగఁ జూచితి విట్లువోలునే
యనల విశుద్ధమైన సతి ♦ నక్కట యెక్కడ నేనిఁ బొమ్మనీ
వని వెడలంగఁ ద్రోచిన దయాగుణ కీర్తికి హానివుట్టదే. 31

క. నాఁడగ్నిలోనఁ ద్రోచిన
వాఁడ వకట యంతఁబోక ♦ వల్లభ నిర్మైత్ర
నేఁడడవిఁ ద్రోచితెదఁ గడు
వాఁడిగదే నీకు రాఘ ♦ వకుల ప్రవరా. 32

గీ. అంతనుండియు నీతోడ ♦ నలిగియున్న
వారమే మదియట్లుండె ♦ వారిజాక్షి
తెఱఁగు వినుమని యిట్లను ♦ మఱియు ముని వి
నీత జాతోత్సుకుండగు ♦ నృపవరునకు. 33

ఉ. క్షత్రియ పుత్రికాభరణ ♦ గౌరవలీల వెలుంగు మేదినీ
పుత్రి మదాశ్రమస్థలము ♦ పొంత వనంబునఁ ద్రోచివచ్చె సౌ
మిత్రి తపస్విబాలకులు ♦ మెత్తుకఁ గన్గొనివచ్చి నాకుఁ ద
న్మాత్ర తెఱుంగఁ జెప్పుటయు ♦ మానినియున్నెడ కేనుగ్రక్కునన్. 34

క. చని యనునయించి యాశ్రమ
మునకుం గొనిపోయి యచటి ♦ మునివర పత్నీ
జనములభంగి నుటజవ
ర్తనిఁ జేసిన యంతఁ గొన్ని ♦ దినములు సనినన్. 35

క. చకితాత్ములగు మహీసుర
లకుఁ బ్రీతియొనర్ప నాఁడు ♦ లవణుని వధసేఁ
తకు నీవనుపఁగ శత్రు
ఘ్నకుమారుండందుఁ బోవు ♦ కందువఁ బ్రీతిన్. 36

క. జనకసుత కవలవారిం
గనుడు నన్ప్రేత సమస్త ♦ కరణీయుఁడనై
మనువంశముఖ్య కుశలవు
లనియెడు నామంబు లిడితి ♦ నయ్యిరువురకున్. 37

శా. కాలౌచిత్యము మీఱఁ బెక్కువలమైఁ ♦ గల్యాణ సౌమ్యాంగులై
కేలీలోల తపస్విదారక సహ ♦ క్రీడం బ్రవర్తిల్లుచున్
బాలేందుద్వయిలీల సుజ్జ్వలకళా ♦ ప్రౌఢత్వముం బొందుచున్
శీలంబాకృతు లొందినట్లగుచు స ♦ త్సేవం బ్రియంబందుచున్. 38

గీ. సకల విద్యలయందుఁ బ్ర ♦ శస్తికెక్కి
యక్కుమారులు రామాయ ♦ ణాఖ్యమైన
మత్ప్రణీత ప్రబంధంబు ♦ మధుర గేయ
సహితముగ నభ్యసించిరి ♦ సచ్చరిత్ర. 39

క. అని తెలియఁబలుకు తనదు వ
చనపద్ధతిమై నెఱిఁగియు ♦ సంశయమతిఁ ద
న్నను సుతులఁజూడ నమ్ముని
మనుజేంద్రున కిట్టులనియె ♦ మఱియుం బ్రీతిన్. 40

క. వారల నిర్వ్యాధమున సం
స్కార విశేషాభిమతులఁ ♦ గావించితి నా
చారవిజిత సంయములగు
వీరలు వార ప్రతర్క్య ♦ విభవైక నిధీ. 41

తే.గీ. ఎంతకాలంబు వోయిన ♦ నెఱవకాద
యొరుల సొమ్మనితలఁచి యా ♦ గోత్సవమున
కిడియ కానుకగా వీరి ♦ నిట్లు తెచ్చి
నిన్నుఁజేర్చితి రఘుకుల ♦ నృపవరేణ్య. 42

క. అనవుడు జనపతి నెమ్మన
మున నచ్చెరువాటు ముదము ♦ ముప్పిరి గొనఁగాఁ
గనుదోయి సమ్మదాశ్రుల
మునుఁగఁగఁ బులకములు మేన ♦ మునుఁగువడంగన్. 43

క. ఆనందము గదిరిన నభి
మానియగుట నయ్యవస్థ ♦ మది నిడుకొని య
క్లేనిం గర్తవ్యము దగ
నానతియిండనిన మునిజ ♦ నాగ్రణి ప్రీతిన్. 44

సీ. జనకతనూజఁ గై ♦ కొనుమిది మామతం
బనిన వినీతుఁడై ♦ యవ్విభుండు
మునినాథ యవిచార ♦ ముఖ్యంబుగాన లో
కంబు మెచ్చించుట ♦ కడిఁదిగాదె
ముద్దియ మీచిత్త ♦ మునకుఁ బోలినభంగి
నీయెడ శపథంబు ♦ సేయుఁగాక
యనవుడు నిదివోలు ♦ నని ముని శాసింపఁ
దాపసీజన సహి ♦ తంబుగాఁగ
సీత యచ్చటికేతెంచి ♦ మాతయైన
భూమిదెసఁ జూచి యెమ్మెయి ♦ రామనృపతి
కేనుదప్పలి దానన ♦ యేని నన్నుఁ
జేర్చికొనుమని తడవ న ♦ చ్చెరువుగాఁగ. 45

మ. అవనీదేవత సింహపీఠగతయై ♦ యచ్చోటఁ దోతెంచి రా
ఘవుఁ దేవిం దొడఁదోయిపైనునిచి లో ♦ కంబద్భుతంబంద నే
లవెసం జొచ్చిన ధాత్రికల్గు నృపులా ♦ ల్యంబున్మునీంద్రుండు యో
గ్యవచోయుక్తులఁ బాపి పుత్రియు ♦ గ యోగానందమగ్గించుచున్. 46

క. ఇహపర సౌఖ్యనిదానము
మహితాపత్యంబ యనుచు ♦ మనుజేంద్రు మనో
విహరణముఁ బుత్రిలాభ
ప్రహర్ష విషయంబుఁ జేసెఁ ♦ బరమప్రీతిన్. 47

గీ. అక్కుమారులు రాము పా ♦ దాంబుజముల
కెరఁగి భూదేవి తప్పు స ♦ హింపవలయు
దేవయని మున్నుపుట్టఁ బ్రా ♦ ర్థించునట్లు
గాఁగ నత్తఱి వాల్మీకి ♦ గఱపుటయును. 48

క. వారలు నవ్విధమున నా
భూరమణుని మదికినింపు ♦ పుట్టింపఁగ మం
దార కుసుమములు దొరఁగెను
బోరన దివి దేవదుందు ♦ భులు గర్జిల్లెన్. 49

చ. జయ జయ శబ్దముల్ సెలఁగ ♦ సర్వజనంబులు నెలర్ప నర్మిలిం
బ్రియసుత యుగ్మముం దిగిచి ♦ పెద్దయుఁ బ్రొద్దొగిఁ గౌఁగిలించి మో
దయుత మనస్కుఁడై నృపతి ♦ దమ్ముల సమ్మదమొందఁజేసి య
న్వయపరివృద్ధి తల్లుల మ ♦ నంబలరం బ్రకటించి వేడుకన్. 50

క. నగరంబుత్సవ రమ్యం
బుగ నప్పుడలంకరింపఁ ♦ బుచ్చి సముచితం
బుగ సకలజనముఁ బొమ్మని
తగువారిను మునివరుండుఁ ♦ దమ్ములుఁ దానున్. 51

క. కొడుకుల తపస్వివేషము
లుడిపి నరేశ్వరకుమార ♦ యోగ్యపరికరం
బొడఁగూర్చి వారలుచితపు
నడవడి వర్తిల్లఁ గ్రతుది ♦ నంబులు సనినన్. 52

క. ధరణీసురగణము మునీ
శ్వరులను భూపతుల నర్థి ♦ వర్గమునయ్యై
పెరవున సంభావించుచుఁ
బరువడి వీడ్కొలిపె రఘునృ ♦ పాలుండెలమిన్. 53

తే.గీ. వినయ మొప్పంగ వాల్మీకి ♦ మునికి నర్చ
లిచ్చి మీకృప పెంపున ♦ నెల్లవగలుఁ
బాసె నాహ్లాదమొనఁగూడె ♦ భవదనుగ్ర
హంబ మాకేడుగడయును ♦ ననుచు నతని. 54

క. అనుచుటకును బెద్దయు ద
వ్వనుగమనముసేసి భక్తి ♦ నడుగులఁబడి వీ
డ్కొని యమ్మునిసత్తము దీ
వనలం బ్రీతాత్ముఁడగుచు ♦ వచ్చెం బురికిన్. 55

తే.గీ. ఇట్లు కృతకృత్యుఁడగు రాఘ ♦ వేంద్రు నెల్ల
వారునయ్యై విధంబుల ♦ వచ్చికాంచి
మన్ననలు మున్నుగాఁ దమ ♦ విన్నపములు
సఫలములుసేయఁ దోషిత ♦ స్వాంతులైరి. 56

క. తనకన్న ప్రజయకాఁ గై
కొని భూప్రజనెల్ల నొక్క ♦ కొఱంతయులేకుం
డ నడపి పాలించుచు న
మ్మనుజేంద్రుఁడు పూజ్యరాజ్య ♦ మహిమాన్వితుఁడై. 57

(తిక్కన, నిర్వచనోత్తర రామాయణము; 10 ఆ.)

శ్రీరస్తు.

శ్రీకృష్ణమూర్తి బాలక్రీడాభి వర్ణనము

*   *   *   *   *

ఉ. పాపనిఁ బట్టరమ్మ యని ♦ బాధల కోర్వక తెచ్చితెచ్చి తన్
గోపిక లయ్యశోదకును ♦ గుప్పన నప్పనసేయఁ జేయ నా
గోపియు నాగనాగఁ జని ♦ గోకుల మిల్లిలు దప్పకుండ ల
క్ష్మీపతి గుమ్మరుం గడియ ♦ నేపున రేపున నిచ్చనిచ్చలున్. 1

వ. ఇవ్విధంబునం గ్రమక్రమ పరివర్ధమానుండయి తానును బలదేవుండును బెక్కండ్రు బాలురుఁ గేళీలాలసులై తన్నుం బొదివికొని తిరుగ బల్లిదుండై క్రేపల్లె నెల్లెడలం గ్రీడించునప్పుడు. 2

చ. పసఁటులఁబాత మూఁతలిడి ♦ పాలును నేతులుఁ బుక్కిలించి యొం
డు సుమియు దోయిలించి కర ♦ తోయరుహంబులఁ జల్లి మంటితో
నెనయఁగఁ ద్రొక్కిత్రొక్కి ధవ ♦ ళేక్షణరోచు లెలర్ప నాడు నె
వ్వనికిని మాన్పరాక యదు ♦ వంశకుమారుఁ డుదారచేష్టతన్. 3

క. తరువం బెట్టిన బానల
పెరువులు మును గిలుకరించి ♦ పేర్చిన వెన్నల్
నురువు లెసఁగఁ గ్రోలి పిదప
నురలందొ్రచుచును బోవు ♦ నుక్కివపుగతిన్. 4

శా. క్షీరాంభోధి మథించి తాను గృపతో ♦ గీర్వాణకోటిన్ సుధా
పూరప్రీతగఁ జేసినట్టి చెలువం ♦ బుం జూపున ట్టింపుగా
నారంగాఁగిన పాలమీఁగడలు హ ♦ స్తాబ్జంబులం దేవి లీ
లారమ్యంబుగఁ దోడిబాలురకు నె ♦ ల్లం బెట్టి తానుం గొనున్. 5

తే. ఓలిఁ గట్టినయుట్లకు ♦ నుఱికి పెద్ద
బానలందున్న వెన్నలు ♦ బొడికొనుచు
నుట్టులను వ్రచ్చి బానల ♦ నురలఁ ద్రోచి
నురుఁగుఁ జెలికాండ్రకెల్లను ♦ జూఱవిడిచి. 6

సీ. కడవలపాలు స ♦ గము గలయంద్రావి
నీళులు దెచ్చియ ♦ న్నిటను నినుచుఁ
బెరు గంతయును గ్రోలి ♦ పిదప బానలయందు
సంపూర్ణముగఁ బ్రోచి ♦ చల్ల లునుచు
నేతులు గొనిపోయి ♦ నెఱియ నిప్పులఁ బోసి
పెనుమంట లొండొండఁ ♦ దనరఁ జేయుఁ
బెరువులోఁ బాలును ♦ బెరువు వెన్నను వెన్న
చల్లను జల్ల యా ♦ జ్యమునఁ గలపుఁ
దలుగులూడ్చి పెయ్యలనెల్లఁ ♦ దల్లి చన్ను
గుడుప విడుచుఁ గొన్నిటి నలు ♦ గడలఁ దోలు
నుఱక దామెనకొయ్యలు ♦ పెఱికి పాఱ
నైచుఁ గావళ్లె యుట్లను ♦ వ్రచ్చి త్రెంచు. 7

ఉ. ఆడఁగఁ దెచ్చి బాలకుల ♦ నందఱ నయ్యయియాట నొక్కనై
నోడఁగఁ జేసి వీఁపడిచి ♦ యొక్కని నొక్కని నెక్కుఁ బల్వురం
గూడఁగఁ గూఁకటు ల్మడిచి ♦ కోయని యార్చుచు గాసిసేయు సం
క్రీడల నెంతలావరియు ♦ గీడ్పడి చిక్కఁగఁ గృష్ణుఁ డుద్ధతిన్. 8

గోపికలు యశోదతోడ శ్రీకృష్ణుని దుష్టచేష్టితంబుల చెప్పికొనుట

వ. ఈభంగి వ్రేపల్లెయెల్ల నేలకుం గోలకుం దెచ్చుచున్న యక్కుమారు వారింప నలవిగాక గోపాలురెల్లనుల్లంబుల వెక్కసపడి చూచుచుండ గోపికలు

గూడఁబడి యశోదపాలికిం జనుదెంచి. 9

తే. గోతి నీవకాగారాబు ♦ కొడుకుఁ గంటి
వేము పడుపాటు లరయవ ♦ యెట్టి బలియు
నైనఁ దగవు పాటింపరే ♦ యకట కృష్ణుఁ
జిన్నవాఁడని నమ్మియ ♦ మిన్న కునికి. 10

క. కుటిలవు నీవు తనూభవు
నిటుసేయఁగ విడిచితాత్మ ♦ నించుకయుఁను న
క్కటికంబు లేదు వినుమా
యటు సెవులారంగ నిట్టు ♦ లాత్మజ కృతముల్.
వ. అనునెడ నొక్కవ్రేత యన్నాతి ముందరికి వచ్చి. 11

క. నాయింటం బదిగడవల
నేయి పెరుగుఁ బాలుఁ ద్రావె ♦ నీప్రియ తనయుం
డోయమ్మ కడవ లన్నియుఁ
గే యని బోరగిలఁ ద్రోచి ♦ కేరుచు వచ్చున్. 12

తే. పేదవార మింతటితోన ♦ పీడవడితి
మిట్లైన మాకింక నొం ♦ డెద్ది బ్రదుకు
మున్ను వోయిన సేగికి ♦ నెన్నఁ గొలఁది
లేదు నాఁగ వేఱొకగొల్ల ♦ లేమరేఁగి. 13

చ. అసురయొ కాక నీతనయుఁ ♦ డంగన యేఁబది బానలందుఁ బొ
ల్పెసఁగెడు వెన్న యుట్లపయి ♦ నేఁ బదిలంబుగ డించి యుండ వె
క్కసముగ మ్రింగె బానలును ♦ గ్రమ్మనఁ గూలఁగఁ ద్రోచె నట్టులు
న్వెస నుఱుమాడె నేమిగతి ♦ వేఁగుదు నెక్కడఁ జొత్తుఁ జెప్పుమా. 14

వ. అనిపలుక నలుకతోడ గోపిక యోర్తు నర్తించు విధంబునఁ జేతులు సాఁచుచుఁ గృష్ణజననిం గదిసి యిట్లనియె. 15

ఉ. ఓవరిలోన గొంది దెస ♦ నున్నవియెన్నియొ యెన్నఁ బెద్దభాం
డావలి తాళముం దలుపు ♦ నావలఁబోఁ బడమీటి చొచ్చెమా
యావి భవత్సుతుండు వెస ♦ నంతన యేనును బాఱుదెంచితిం
ద్రావెనొ యేమిసేసెనొ ఘృ ♦ తం బొకబొట్టును లేదు లోపలన్. 16

క. ఏపాలములుఁ బాడయ్యెనె
యీపల్లెను జిచ్చువెట్టి ♦ యేగెద మేమున్
మాపసులును గలిగిన నట
నేపగిదిని బ్రదుకరాదె ♦ యిటు చెడుకంటెన్. 17

సీ. అనుచుండ మఱియొక్క ♦ యతివయాగ్రహమున
నందఱఁ ద్రోచికొం ♦ చరుగుదెంచి
యేమని వినియెద ♦ విన్నియునాయింటి
సేగి సెప్పఁగఁ జెట్ట ♦ లాగడీఁడు
నీకొడు కేతెంచి ♦ నెలఁత యెన్నం బది
పనఁటుల నేయును ♦ బాలుఁ బెరుగు
నొండొంటిఁ గలయంగ ♦ నుర్విపై వఱదలు
గాఁ జల్లి పనఁటులు ♦ కాలఁగేలఁ
దన్నియును వ్రేసియును వెసఁ ♦ బిన్న పెంచి
కలుగఁజేసి పాయసము గూ ♦ రలును గూడు
పడుచులకుఁ బెట్టి దొంతులు ♦ పగుల నడిచె
నదరి పెయ్యల నన్నింటి ♦ గుడువ విడిచె. 18

తే. పూస ద్రావిదు దుయ్యను లేదు ♦ పాలఁతి మెడపుఁ
బెరుగు పాలింట నేడ్చిన ♦ బిడ్డకైన
మిడుప లేదెల్ల దానను ♦ జెడితి మొల్లఁ
బోయితిమి ప్రాలుగల పట్టి ♦ పుట్టఁ బట్టి. 19
వ. అనియె నట్టియెడ నోర్తు పెలుచని యిట్లనుం గున. 20

చ. కలయఁగఁ బాలుపిండి తరల ♦ కండము వెన్నయుఁ జెట్టి యట్టులే
నలవడ వండితిం బలియు ♦ నాత్మజులుం బ్రియపడ్డ సాలుగే
నలకుల దొంతి డించి యవి ♦ యన్నియు నుగ్మలి నీతనూజుఁ డొ
ప్పాలువడ మ్రింగెఁ జోద్యమిది ♦ భూతములున్నవి గాక కద్దునన్. 21

క. మగఁడింక నన్ను నైచును
దిగవిడుచుం జంపుఁ గాక ♦ తెల్లము మది న
మ్మ్రగ పుట్టునె యిది చెప్పిన
మొగమోటన మనుపుచుండి ♦ మూసితి వబలా. 22

తే. అనఁగ వేఱొక్క గొల్లత ♦ యమ్మ వినుము
బానలోపల యువపిండి ♦ పంచదార
యొదవఁగలపి మూలను డాఁచి ♦ యుండవచ్చి
తినియె సంతయుఁ గృష్ణుండు ♦ దేవరాన. 23

క. అంతటఁ బోవఁడు గూనెఁడు
సంతసమునఁ బావికొనియె ♦ జయ్యనఁ గలకూ
డంతయును విష్ణుమాయ ప
డంతీ యివి శిశువునం ద ♦ డంగెడు పనులే.

ఉ. నావుడు నోర్తు నెమ్మొగము ♦ నంగడుదైన్యము దోప వచ్చి నా
యావులఁ గ్రేపులం గలపి ♦ యార్చి నెలార్చినఁ బోయి ఘోరదు
ర్గావలి సొచ్చె నింట మగఁ ♦ డాత్మజు లెవ్వరు లేరు ప్రల్లదుం
డీవిధి మమ్ము మన్నిగొని ♦ యెన్ భవదీయ సుతుండు గోపికా. 24

ఆ. పుట్టియంత వెన్న ♦ ప్రోవుగఁ బెట్టితిఁ
గడఁగి కడఁగి యొక్క ♦ గనప చేర
నంతవట్టు మ్రింగె ♦ నటుసూచి చూడక
యుండ నిట్టిమనుజు ♦ లుర్విఁ గలరె. 25

వ. అనియె నివ్విధంబున నందఱుఁ గూడి యొక్కట నచ్చేడియమీఁద
నధిక్షేపించి. 26

క. ఎక్కడి కేనియుఁ బోయెద
మిక్కట్టపుఁ బాటుపడఁగ ♦ నేమోర్వము నీ
చొక్కపుఁ గొడుకును నీవును
నొక్కతలై సుక్కుమాని ♦ యుండుఁడు సుమ్మన్. 27

వ. అనినవిని యశోదాదేవి వేర్వేఱ వారి ననూనయించి. 28

క. మీసేగు లెల్లనచ్చెద
వేసరకుఁడు మీరు లేక ♦ వేగునె మాకున్
జేసెం జేయఁడు బాలకుఁ
డాసురపుం బనులు నిజము ♦ లనియెదరు బలే. 29

క. బొంకాడెడు గలితలెమీ
రింకిటఁ జూచుకొనుఁ డితని ♦ నెల్లిడిచెదనో
కింకయును గలఁకయును మది
శంకయుఁ బోవిడిచి చనుఁడు ♦ సదనంబులకున్. 30

వ. అనిన నట్లకాకయని గోపికలు నిజస్థానంబులకుంజనిరి తదనంతరంబ. 31

మ. భువనక్లేశము లెల్లమాన్ప శిశుతా ♦ స్ఫూర్తిం బ్రివర్తిల్లుచున్
వివిధక్రీడలఁ బ్రొడయైన ప్రభువున్ ♦ విష్ణుం బ్రివర్ధిష్ణు నా
నవనీతామృత చోరుఁ జూచి యెలమిన్ ♦ రాజాస్య యాత్మీయసం
భవతాబుద్ధిఁ బ్రవృద్ధమైన మమతా ♦ బంధంబు సంధిల్లఁగన్. 32

శా. ఏలా యిందును నందుఁ బాఱెదవు నీ ♦ కే ప్రాఁతియే వెన్నలుం
బాలుం బాలక చాలఁ జేఁపె నిదె నా ♦ పాలిండ్లు పెన్ సోనలై
పాలొక్కుమ్మడిఁ గ్రమ్ముచున్నయవి నీ ♦ భావంబునం దృప్తిగాఁ
గ్రోలం జాలవె యింతవట్టకట యీ ♦ గోసేల చుట్టాలలోన్. 33

తే. తల్లి చనుఁబాలు గ్రుక్కెడు ♦ తక్కెనయవి
పుట్టెఁడును నొక్క రూపను ♦ భూమిఁ బరఁగు
నొడువు బొంకయ్యెఁ జన్నిత్తుఁ ♦ దొడల మీఁద
గుండెవట్టి యించుక దడ ♦ వుండవన్న. 34

క. అని యెత్తుకొని యురంబునఁ
దనియఁగ నదిమికొని చన్ను ♦ తన్ముఖమునకున్
ఘనదుగ్ధ పిచ్ఛిలమ్ముగ
మన మలరఁగ నిచ్చుటయుఁ గు ♦ మారుఁడు ప్రీతిన్. 35

చ. మును జననీ స్తనంబులకు ♦ మోపఁగ వ్రేఁగయి యున్నయట్టి య
ప్పినుతపయస్సు లన్నియును ♦ వేడుకతోఁ గడుపార నారగిం
చినఁ బ్రియమంది నందసతి ♦ చెక్కులు నక్కను మస్తకంబు మూ
ర్కొనుచును ముద్దులాడి మతి ♦ కొండొకసేపునకుం బ్రియంబునన్. 36

వ. అయ్యర్భకు నుద్దేశించి. 37

క. పలువాత లేచి నీదగు
కొలగాములు చక్కదొ్రచి ♦ కొనఁబోయె దినం
బలుగువడి చనియె నీపను
లజాతివి నిన్ను నేమి ♦ యననేర్తు సుతా. 38

క. విడిచిన నెప్పటి చని యా
గడములు చేసెదవు నిన్నుఁ ♦ గాచుట మాకుం
గడుబ్రేఁగు దుర్జనుని నిలఁ
దడయక యెలుకమెయి దొ్రపు ♦ తగుమందెందున్. 39

(ఎఱ్ఱా ప్రెగ్గడ)
(హరివంశము, పూర్వభాగము, 5 ఆ॥)

శ్రీరస్తు.

హరిశ్చంద్రోపాఖ్యానము

— ♦ నక్షత్రకుండు హరిశ్చంద్రు నమ్మఁజూపుట ♦ —

* * *

" నామీఁద నచ్చు ధనంబెల్ల నీకు
నే మానవుం డిచ్చు నీ మతిలోన
నతనికి బంటుగా నమ్ముకో నన్ను,
మతిలోన వల దనుమానింప.'' ననిన;—
నావటు ధూర్తుండు నట్లకా కనుచు
వావిరి నా రాజు వలపలి కేలు
తన పుస్తకపుఁ ద్రాటఁ దగ ముడి వేసి,
చనుమంచు నటు కొని చని పురిలోనఁ,
బొడగన్న వా రెల్లఁ బురపురఁ బొక్క
నడరి పేరెత్తి యిట్లని యమ్మ దొడఁగె.—
'జనులార, వసుధలో సన్నుతి కెక్క
వనజాత బాంధవ వంశ వర్ధనుని
సార వర్తను హరిశ్చంద్ర నరేంద్రుఁ
గోరిన ధన మిచ్చి కొనరయ్య మీరు.
అరుదుగా బొందితో నమరేంద్రపురికి
జరిగిన యట్టి త్రిశంకు భూపాలు
కూరిమి పుత్త్రు సద్గుణ విభూషణునిఁ
గోరిన ధనమిచ్చి కొనరయ్య మీరు.

త్రిజగంబులను మేటి దీవుల నెల్ల
నిజ జయ స్తంభముల్ నిలిపి యవక్రి
భూరి పరాక్రమంబున నొప్పు రాజుఁ
గోరిన ధన మిచ్చి కొనరయ్య మీరు.
కలరాజ్య మెల్ల నాకౌశిక మునికి
నిల యెల్ల నెఱుఁగంగ 'నిచ్చితి' ననుచు
ధార వోసిన మహా దాన వినోదిఁ
గోరిన ధన మిచ్చి కొనరయ్య మీరు.
బేతాళుతలఁ ద్రెవ్వ వ్రేసి సన్మునుల
భీతి నివారించి పేర్చిన యట్టి
వీర శేఖరుఁ జగ ద్విఖ్యాత చరితుఁ
గోరిన ధన మిచ్చి కొనరయ్య మీరు.'

— ◆ వీరబాహుఁడు హరిశ్చంద్రు బంటుగాఁ గొనుట ◆ —

అని వాడ వాడల నమ్మ నత్తజిని
బెను వొందు పేరును బెంపును జెప్పి
యవనీశు మునిపుత్రుఁ డమ్మ వాక్యములు
చెవుల సోఁకుటయు నచ్చెరువంది చెలఁగి;—
పొదలు పాపంబులు వోఁ దోలి ముక్తిఁ
గడియించు మణికర్ణికా సమీపమున,
మత మారఁ దన తపో మహిమఁ గౌశికుడు
పితృవనం బొకటి గల్పించి, యామున్నె
యురుశక్తి వీరబాహుని పేర జమునిఁ
బరఁగిన చండాల పతిగా సృజింపఁ—
గుఱు వెండ్రుకలఁ గొరకొప్పిడి, కావి

యఱవుడు తలనిట్టు నట్టును జుట్టి,
జేగురు బొట్టిడి, చెవి సంకుఁగొడుపు
లాగుగా వ్రేలఁ దెల్లని ముడ్సు నిల్పి,
తోలులు వోయిన పాఁతతోలునఁ గప్పి,
బలుగత్తి మొల నచ్చుపడ నమరించి,
కడు మైల పేలికఁ గాసించి, నడుము
బడికి నేసిన యరపట్టె బిగించి,
యెడమచేఁ బశుమాంస మేర్చిన గుదియఁ
గడమచే నినుప యుంగరముల గుదియఁ
గడజాతిగాఁ బూని, క్రిందు సందడిని
జడియింప సంబళి సంబళి యనుచు,
పళముగా మెఱసెడి తనమేని కుష్ఠు
పొలసుకై జుమ్మని పొలయు మక్షికలఁ
గుంచియతోఁ జోఁపు కొనుచుఁ, బెన్నలుపు
మించి కందెన నూనె మేఁగినట్లున్న
మొగమునఁ జీఁకట్లు ముడివడఁ, గల్లు
సగము ద్రావిన కుండఁ జంకట నిఱికి,
మీఱిన మదమున మెయి దేలగిల్లఁ
బాఱంగ, వెడపాటఁ బాడుచు, బయలు
జాఱుచు, నల్ల పచ్చనిపాడి మ్రింగి
తోఱమీసము నుల్చి, గ్రుడ్లెఱ్ఱ చేసి,
కెలనివారల బూతు గెరలఁ దిట్టుచును,
'దొలఁగు! రా జెవ్వఁడు? దొర యెవ్వఁ?' డనుచుఁ,
ద్రాగిన రోఁజు మత్తా గొని, యున్న
లాగుల నల్ల నల్లన నృపుఁ గదిసి,

యొరువ రాక బిట్టోకిలిం దొదువ
నోర మద్యపుఁ గంపు నూల్కొనఁ బలికె.
'ఓరి నా పంచిన యుడిగ మేమైనఁ
గోరి సేయుచు నొఱగొడ్డెంబు లేక
కొలిచెదవేని యీ గోఁచిబాఁపనికి
వలసిన ధనమంత వట్టును నిచ్చి,
బంటుగా నేలుదుఁ బరఁగ ని. న్న'నినఁ;—'
గంటకం బొదవ భూకాంతుఁ డి ట్లనియె.—
'ఓరి చండాలుఁడ, యూర కుండెదవొ?
నోర వ్రేయఁగ వలెనో పండ్లు డుల్ల?
నుడుగక కల్లు గ్రుడ్లుఱుకంగఁ ద్రావి,
యొడ లెఱుంగక ప్రేలె దూరక నీవు.
కులహీనుఁడవు భాను కులజుని నన్ను
విలిచి, యేలెద నంటె, వెఱ పింత లేక!
కట్టిన దొక బట్ట క ప్పొక తోలు
చుట్టిన దొకచింపి సొమ్మెల్ల నినుము;
కక్కు వచ్చెడి నిన్నుఁ గనుఁగొన; నకట!
వక్క సేయని లేకివాఁడవు నీవు?
నే నేడ! నీ వేడ! నెమ్మిఁ గౌశికుని
కే నచ్చుధన మేడ! నీ లాగు మెట్టు
మెట్టునఁ దఱిమిన మెఱమెడు కోప
మెట్టు పుట్టెదు, విన్న నెవ్వరి కైన?'
నావుడు;— వాఁడును 'నామీఁద నలుగ
దేవతలకు నైనఁ దీర దెల్లిందుఁ,
దప్పు లెల్లను దండధరుఁడ నై వెదకి

చప్పుడు గాకుండ జనుల దండింతు.
మాటలఁ బని యేల మాకును నీకు?
మాటి మాటికి నన్ను మాలవాఁ డంచు
నీకు రోయఁగ నేల? నీతండ్రి కులము
నాకులంబును నొక్క నాణె మై యుండు.
నిప్పు డే నెట్లుంటి నేమి? కౌశికుని
య ప్పెట్లు దీర్చెద? వఖ్యుఁ గాదొ? చూడు.
తులువ, నీ మది నింత దురభిమానంబు
గలవాఁడ, వీ ముంజి గానిచే నిట్లు
దొసఁగులఁ బడి చిక్కి దొంగ చందమున
వెస కట్టు వడి, నీచ వృత్తి రా నేల?
కినిసి నీతోడఁ దర్కింప నేమిటికి?
ధనముఁ బెట్టిన నెందు దానులు లేరొ?'
అని హరిశ్చంద్రుండు నాయత్యజుండుఁ
గనలి తర్కింప నక్షత్రకుం డనియె.—
"నలినాప్త కులనాథ, నాతోడ నీవు
పలికిన మాటల పద్ధతి దప్పె.
'మునినాథుతో మున్ను మునికిన మితికి
ధన మిచ్చు వానికి దాసునిఁ గాఁగఁ
గొనిపోయి న న్నమ్ముకొ.' మ్మంటి గాని
'వినుత సత్కులజుని వెదకి యిమ్మ'నవు.
వీని కులం బేల? వీని రూ పేల?
వీని గుణం బేల? వీని పెం పేల?
మాలైన నేమి? బ్రాహ్మణుఁ డైన నేమి?
తోలు గప్పిన నేమి? తులు వైన నేమి?

గంజాయి దినె నేమి? కలు ద్రావె నేమి?
సంజక ధనమిచ్చు నతఁడె నా మెచ్చు.
పస్తాత్తి యెలుకలఁ బట్టె నోపినను,
పిల్లి శాస్త్రమె? మంటిపిల్లి యే చాలుఁ
'గోరిన ధన మిచ్చి కొనరం డ'టంచు
నూరక మొఱ పెట్టు చుండ నాపాలె?
వారక నినుఁ గొన వచ్చిన వారి
తో రాయిడించి పోఁ దోల నీ పాలె?
మలఁకలు మాని యీ మాలని నేలి
కలధన మిప్పింపఁ గలవో? కాదేని
పెక్కు మాటలు గట్టి పెట్టి, సత్యంబు
దక్కి, 'బొంకితి.' నని తలఁగి పోయెదవో?
బలువున నినుఁ దాటఁ బట్టి పట్టణము
కలయఁ ద్రిమ్మర నాకుఁ గారణం బేమి?
విను నాప్రతిజ్ఞ;— నీ విత్త మింతటికి
నినుమడి పెట్టిన నింక నొండొకని
కేగతి నిను నమ్మ, నితనికే కాని,
శ్రీగురు నాన, కాశీనాథు నాన."
యని రాజు మునిపుత్రుఁ డాడు వాక్యముల
విని యంత్యజుఁడు మోము వికసింపఁ బలికెఁ.
'బరిణమించితి నిన్ను బాఁపన వడుగ;
తిరుగక యీమాట తిరముగా నిలుపు.
వక్క సేయని లేకివాఁ డని వన్ను
లెక్కసేయక కరాళించె నీ రాజు.
వాటమై యీమాట పడి నమ్మ వోలె

నాటి యున్నది నేఁడు నా మనంబునను.
కెంటక యీయప్పు కెంటి యీ తులువ
బంటుగా నేలక పాయదు కోప.
మప్పు ధనం బింత, యని గుఱి నాకుఁ
జెప్పుము చెల్లింతుఁ జేకొను.' మనిన;—
నలరి నక్షత్రకుఁ డతనితోఁ దెలియఁ
బలికె:—'నీ భూపాలుపై తరు వనెడి
చేతిసంకెల వీడఁ జేసెద వేని,
దాతవు నాపాలి ధర్మ దేవతవు;
వేడుకజెట్టి గావించి నా పూన్కి
వీడ నాడకు; మాకు విత్త మింత నిన,
లోఁగి, యీఁతకుఁ గానిలోఁ తని, జెట్టి
వీఁగక, సర్వథా వినియెద వేని,
పురుషుఁ డేనుఁగు నెక్కి పొడవుగా నిక్కి
పరరత్న మెగసిపో వైచిన పొడవు
ధనరాశి మా కిమ్ము; తడయక లెమ్ము!
విను నిక్క మిది సుమ్ము, వీఁడు నీ సొమ్ము
గాను.' మన్న వాఁడు నిక్కుచుఁ బల్కె:— "నీకు
ధనరాశి యిచ్చోటఁ దఱలక యిత్తు.
నొక విచారము మాకు నొదవె. నీ రాజు
సుకవాసి, పనిపంద, చూపుగుజ్జంబు,
మామిడి కిరింది సోమరి, మేదకుండు,
బూమె తుంటరి, యెనుపోతుపై వాన,
మొండరి, చల్ల చప్పుడు, గోడచేర్పు,
చండిపో, తనునట్టి జాడ నున్నాఁడు.

చెప్పిన పని జాగు సేసిన వేళ,
ముప్పిరి గొను కోపమున మొఱ వెట్ట
దుష్టున వీఁపు కంతులుగట్ట మోఁది
జట్టు వాపినఁ, 'గొల్వ చాలు నా' కనుచుఁ
దక్క పోయిన, వెంటఁ దగుల నా వశమె?
యక్కునఁ బెనఁచిన ట్లున్నాఁడు వీఁడు.
గొలుసు దప్పినయట్టి కోఁతి చందమునఁ
గలధన మీవు రొక్కము గొని పోదు.
పెండ్లాలు పుత్రులు హితులు బంధువులుఁ
దల్లి దండ్రులు నన్న దమ్ములుఁ గలుగు
వాని నెమ్మది నమ్మ వచ్చు గా; కిట్టి
వాని నేగతి నమ్మ వచ్చు నా?' క''నిన;—
నక్షత్రకుండు భూనాయకుఁ జూచి
దక్షతఁ జండాలుఁ డగు నొడంబఱచి
"పూఁట పూఁటకు జరుపుదు వుచ్చి చనక,
'పూఁటకాఁపవె నీవు పొ. మ్మ'ని యనక
మితి వోక మున్నె నీ మీఁదిధనంబు
మతమునఁ జెల్లింపు మాకిప్పు. డ''నుచు,
బోధించి ప్రక్కలు వొడుచు నవ్వడుగు
బాధకు నలసి, భూపతి మదిలోన
'నెడపక ధనముఁ బ్రోవి వడి నేఁటితోడఁ
గడతుఁ గౌశికు మాయఘట్ట మే'ననుచు,
వీరబాహును జూచి విను మని పలికె.—
'ఏరీతి 'నపనమ్మి కేల నా మీఁదఁ?
జాల నీతని కుక్క సత్యంబు కొఱకు

నూలిపోఁగునఁ జిక్కి నుసల కున్నాఁడఁ.
దల్లి సత్యము నాకుఁ, దండ్రి సుజ్ఞాన,
మెల్లెడ సోదరుఁ డెసఁగు ధర్మంబు,
చెలువార ధైర్యంబు చెలికాఁడు, శాంతి
కులసతి, వినయంబు కొడుకు చర్చింప.
నే సత్యమునకుఁగా నిప్పుడు నీకు
దాసుఁడ నై జట్టి దక్కుచున్నాఁడ.
నట్టి సత్యంబు నేఁ డగు నాకుఁ బూఁట.
గట్టిగాఁ జేపట్టి కలఁక పో విడువు.
నీయాజ్ఞఁ దల మోచి నీ కనుసన్నఁ
బాయక నీపంపుపను లొడఁ గూర్తు.
నలఁగక నా చేయు నంతకాలంబు
నలసిన, సొలసిన, నటు నిటుఁ జనిన,
మఱచిన, వెఱచిన, మఱి నీ ధనంబుఁ
జెఱచినఁ, బఱచినఁ, జేయఁ లే ననిన,
విసికినఁ, గసికినఁ, వెడనిద్ర నొంది
నుసలిన, మసలిన, నొప్పిఁ జెప్పినను,
మెఱుఁగులు గ్రమ్మ నా మేటి ఖడ్గమునఁ
దఱిఁగి రక్తము గాఱఁ దన తల దెగ్గించి
నీ పాదముల మీఁద నిలుపుదు. నిదియె
నాపూని.క' నిన;— నంతట సమ్మతించి,
వీరబాహుఁడు తనవెంట నేతెంచు
ఘోర మూర్తుల నతి క్రూర వర్తనులఁ
దన కింకరులఁ బంపి, ధనము దెప్పించి,
ఘనతర పర్వతాకారంబు గాను

జెనుర సి వోయించి, ప్రియము రెట్టించు
మునికుమారున కిచ్చి, మ్రొక్కి పొమ్మనిన;—
నక్షత్రకుండు నానందంబు నొంది 220
లక్షభంగుల నృపాలకుని దీవించి,
'యుర్వీశ' మాకు నీ వొడఁబడ్డ ధనము
సర్వంబుఁ జెల్లె నీశ్వరసాక్షి గాను.
విచ్చేయు మిఁక.' నని, వీరబాహునకుఁ
జెచ్చెర నప్పన సేసెఁ జేసేత.
దివినుండి కనుఁగొని దివిజులు మెచ్చి,
యవనీతలేశున కాఁకలి దప్ప
లాదవ కుండఁగ వరం బొసఁగి రావేళ. 228

(గౌరనమంత్రి)
(హరిశ్చంద్రద్విపద, ఉత్తరభాగము)



4253

END OF TITLE